వైభవంగా రాములోరి శోభాయాత్ర..



ఖమ్మంఅర్బన్: ఇందిరానగర్ పర్ణశాలలో రాములోరి శోభాయాత్ర



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో శ్రీ సీతారామచంద్రస్వాముల ఊరేగింపు

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఇందిరానగర్ పర్ణశాల రామాలయ ఉత్సవకమిటీ ఆధ్వర్యాన ఆదివారం సీతారాముల కల్యాణం అనంతరం స్వామివారిని ప్రత్యేక రథంపై ఉంచి డప్పు నృత్యం, కోలాట ప్రదర్శన, బాణాసంచాల మధ్య శోభాయాత్ర సాగించారు.

ముస్లిం యువత.. పానకం, మజ్జిగ పంపిణీ



పానకం, మజ్జిగ పంపిణీ చేస్తున్న ముస్లింలు



ఖమ్మంగాంధీచౌక్: మజ్జిగ పంపిణీ చేస్తున్న చిన్నారులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఇందిరానగర్ పర్ణశాల రామాలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా ఇందిరానగర్ ముస్లిం యువత ఆధ్వర్యాన ఆదివారం భక్తులకు పానకం, మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి తాపం నుంచి రక్షణకు శీతల పానియాలు అందించి వారు అనుసరణీయంగా నిలిచి పలువురు అభినందనలు పొందారు.



ఖమ్మంఅర్బన్: ఇందిరానగర్ పర్ణశాల రామాలయంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



నేలకొండపల్లి: రామదాసు ధ్యాన మందిరంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



కూసుమంచి: జీళ్లచెరువులో స్వామివారి కల్యాణం



ఖమ్మంగాంధీచౌక్: గుట్టలబజార్ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో..

సీతారామ కల్యాణ వైభోగం

కనుల వండవగా రాములోరి కల్యాణ మహోత్సవం

జగదానంద కారకుడైన జగదభిరాముడు, సీతాదేవీ కల్యాణ మహోత్సవం వాడవాడలా కనుల పండువగా జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం చలువ పందిళ్లలో సర్వాలంకరణ భూషితుడైన శ్రీరాముడు, జానకీ మాత ఉత్సవ విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణ క్రతువును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో ఆద్యంతం భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందగా.. ఆలయాలన్నీ కిటకిటలాడాయి. అనంతరం స్వామివార్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కమిటీల ఆధ్వర్యాన భక్తులకు పానకం, పులిహోర, మజ్జిక పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో మంగళసూత్రం చూపిస్తున్న అర్చకులు



ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో కల్యాణానికి హాజరైన భక్తులు



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు



రఘునాథపాలెం: కోయచలక దేవాలయంలో..



గాంధీచౌక్‌లో..



ఖమ్మంరూరల్: స్వామివారి తలంబ్రాలను కలుపుతున్న మహిళలు



ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లోకి రాములోరిని తీసుకొస్తున్న భక్తులు



కూసుమంచి: గట్టుసింగారంలో తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకొస్తున్న భక్తులు



కామేపల్లి: పండితాపురం రామాలయంలో పాల్గొన్న భక్తులు



కామేపల్లి: పండితాపురం రామాలయంలో సీతారాముల కల్యాణం తిలకిస్తున్న భక్తులు



ఖమ్మం మామిళ్లగూడెం: మజ్జిగ పంపిణీ చేస్తున్న బీజేపీ నేతలు



తిరుమలాయపాలెం: కొక్కిరేణిలో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

క్లుప్తంగా

చోటేబాబాకు అవార్డు



అవార్డు అందుకుంటున్న చోటేబాబా

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంకు చెందిన డాక్టర్ చోటే బాబా రాజకీయ, వ్యాపార, సామాజిక సేవా రంగాల్లో రాణిస్తుండడంతో ఫిలాంత్రోఫిక్ సొసైటీ బాధ్యులు నంది అవార్డు ప్రకటించారు. ఏపీలోని రాజమండ్రిలో జరిగిన సమావేశంలో ఆయనకు ఆ రాష్ట్రమంత్రి కందుల దుర్గేష్ అవార్డు అందించి సన్మానించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్ట్
వినోద	మ్యాడ్ స్క్వేర్
సాయిరాం	సారీ
ఆదిత్య	రాబిన్‌హుడ్
శ్రీనివాస	ఎల్2:ఎంపురాన్
	ఆదిత్య 369

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	28		20
బెండకాయ	28	పాలకూర	4
పచ్చిమిర్చి	44		20
కాకర	38	చుక్కకూర	4
బీట్‌రూట్	28		20
బీర	40	తోటకూర	4
దొండ	20		20
పొట్లకాయ	20	గోంగూర	4
చిక్కుడు	70		20
గోరుచిక్కుడు	44	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	28		20
క్యాప్సికం	54	-ఖమ్మం వ్యవసాయం	

విద్యార్థి దశ ఎంతో విలువైనది

స్టిములస్'లో జిల్లా జడ్జి రాజగోపాల్

ఖమ్మం సహకారనగర్: ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో విలువైనదని, విద్యార్థి దశలోనే గొప్ప లక్ష్యాలను ఎంచుకొని నిరంతరం ప్రణాళికతో సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని స్టెమ్ స్పార్క్ – రెజొనెన్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను 'స్టిమ్యులస్' పేరిట నిర్వహించగా జిల్లా జడ్జి ముఖ్య అతిథిగా మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల కోసం కొంత సమయం కేటాయించి వారితో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. విద్యార్థులు, సెల్‌ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ పుస్తక పఠనానికి ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణిలు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశయాల కోసం నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాజగోపాల్, డైరెక్టర్లు

సంఘం బలోపేతానికి కృషి

ఖమ్మం మామిళ్లగూడెం: సంఘ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, డాక్టర్ విజయలక్ష్మి, రిటైర్డ్ తహసీల్దార్ ఆర్.రవీందర్ రావు కోరారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈమేరకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఎస్.జనార్దన్, కార్యదర్శి జి.సూర్యప్రకాశరావు, నాయకులు ఎం.శ్రీహరి, డీఎస్‌పీ నరసయ్య,, ఉప్పలయ్య, జి.నాగేశ్వర్‌రావు, ఆంజనేయులు, మోహన్ రావు, భాస్కర్‌రావు, జె.వెంకటేశ్వర్లు, మోహన్ రావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో ముందు నిలవాలి

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు పోటీ ప్రపంచంలో నెగ్గేలా అన్ని రంగాల్లో ముందు నిలవాలని వక్తలు సూచించారు. శ్రీనగర్ కాలనీలోని సెంచరీ హైస్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాస్, ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు కస్తాల సత్యనారాయణ, విజయలక్ష్మి, డాక్టర్ యాలముడి మనోజ్, గౌతమ్, గుమ్మడి రాఘవేంద్ర తదితరులు పాల్గొని మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ డీవీఎస్ ప్రభాకర్‌రావు, డైరెక్టర్ వంశీకృష్ణతో పాటు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్య అతిథులు, యాజమాన్యం

స్పాట్ వాల్యుయేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

ఖమ్మం సహకారనగర్: నేడు (సోమవారం) నుంచి పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ ప్రారంభమవుతున్న క్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వాల్యుయేషన్ నుంచి మినహాయింపునివ్వాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు కోరారు. ఈమేరకు శనివారం నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో డీఈఓ సోమశేఖరశర్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వాల్యుయేషన్ నుంచి వికలాంగులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, పదవీ విరమణకు దగ్గర ఉన్న వారికి మినహాయింపునివ్వాలని కోరారు. దీనికి డీఈఓ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ అమృత్‌కుమార్, రత్న కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న పీఆర్‌టీయూ బాధ్యులు

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఎగురవేసి పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: బీరోలులో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నేతలు



కూసుమంచి: పాలేరులో సీనియర్ నాయకుడిని సత్కరిస్తున్న పార్టీ నేతలు



ఖమ్మం మామిళ్లగూడెం: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

పన్నులు పక్కదారి పట్టకుండా..

నగరంలో అండర్ అసెస్‌మెంట్‌కు చర్యలు

- పైలట్ ప్రాజెక్ట్‌గా 43వ డివిజన్
- అదనపు నిర్మాణాల గుర్తించేలా నగరమంతటా సర్వే
- నేడు ఏజెన్సీ నిర్వాహకులతో కమిషనర్ సమావేశం



ఖమ్మం నగరం వ్యూ

ఖమ్మంమయూరిసెంటర్: క్షేత్రస్థాయిలో కొంతమంది సిబ్బంది చేతివాటం.. యజమానుల తప్పుడు లెక్కల కారణంగా నగర పాలక సంస్థకు ఆస్తి పన్నుల ద్వారా వచ్చే ఆదాయానికి భారీగా గండి పడుతోంది. భవన యజమానులు కొంతమంది సిబ్బందితో కలిసి కుమ్మక్కై, అధికారులను పక్కదారి పట్టించి పన్నులు తక్కువగా వచ్చేలా అసెస్‌మెంట్ల కొలతలను వేయించారు. ఇక మరికొంత మంది అనుమతులు లేకుండానే భవనాలు నిర్మించడం, అనుమతులు తీసుకున్న వాటికి అదనంగా నిర్మాణాలు చేపట్టి అసెస్‌మెంట్ లెక్కల్లో చూపించకుండా పన్ను ఎగవేస్తున్నారు. దీంతో ఖమ్మం నగర పాలక సంస్థ కోట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోతోంది. ఈ నేపథ్యాన నగరంలో ఉన్న ప్రస్తుత నిర్మాణాలు, యజమానులు తీసుకున్న అనుమతులకు సంబంధించి సర్వే నిర్వహించాలని పాలకులు, కలెక్టర్, కేఎంసీ కమిషనర్ నిర్ణయించారు. ఇటీవల జరిగిన కేఎంసీ కౌన్సిల్ సమావేశంలో సైతం జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని ప్రస్తావించి, అండర్ అసెస్‌మెంట్ చేస్తామని తెలిపారు.

పెరిగిన పన్ను..

ఏజెన్సీ నిర్వాహకులు 43వ డివిజన్‌లో చేసిన సర్వేతో పలు విషయాలు బయటకు వచ్చాయి. ఈ డివిజన్‌లో రెవెన్యూ విభాగం లెక్కల ప్రకారం ప్రస్తుతం ఆస్తి పన్ను చెల్లిస్తున్న అసెస్‌మెంట్లు సుమారు 500కు పైగా ఉండగా.. రూ.1.20 కోట్లు పన్ను కేఎంసీకి ఆదాయంగా వస్తోంది. ఏజెన్సీ నిర్వాహకులు సర్వే పూర్తి చేసిన తర్వాత 963 అసెస్‌మెంట్‌లు ఉన్నట్లు గుర్తించారు. ఉన్న భవనాలకు కొలతలు తక్కువగా వేయించినట్లు సర్వేలో నిర్ధారించినట్లు సమాచారం. ఏజెన్సీ బృందం అసెస్‌మెంట్లకు పన్నులు లెక్కించగా.. మరో రూ.62 లక్షలు వరకు పన్ను పెరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా 11వ రెవెన్యూ వార్డులో గల 43వ డివిజన్‌లో 50 శాతం పన్ను రివైజ్ అయినట్లు సమాచారం.

43వ డివిజన్ ప్రాతిపదికన..

నగరంలో కమర్షియల్ ప్రాంతంగా, అధిక భవన సముదాయాలు ఉన్న 11వ రెవెన్యూ వార్డులో గల 43వ డివిజన్‌ను పైలట్ ప్రాజెక్ట్ కింద అధికారులు గతేడాది అక్టోబర్‌లో అండర్ అసెస్‌మెంట్‌లపై పునఃపరిశీలన చేశారు. జియో ట్యాగింగ్ ద్వారా భవన సముదాయాల కొలతలను తీసుకోవడంతో పాటు ప్రస్తుతం ఆ భవనానికి వస్తున్న పన్నును తెలుసుకుని పన్ను రివైజ్ చేస్తే ఎంత పన్ను పెరుగుతుందనే లెక్కలను కట్టారు. ప్రతీ భవనాన్ని గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలించి, ప్రతీ ఇంటికి జియో ట్యాగింగ్ చేశారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలు, దానికి సంబంధించిన అనుమతులు, ప్రస్తుతం చెల్లిస్తున్న ఆస్తి పన్ను వివరాలను ఈ సర్వే ద్వారా సేకరించారు.

నగరంలో అసెస్‌మెంట్ల వివరాలు..

మొత్తం అసెస్‌మెంట్లు	82,148
రెసిడెన్షియల్ భవనాలు	74,271
కమర్షియల్ భవనాలు	3,700
రెండు ఉన్నవి	4,177

ఏజెన్సీతో సమావేశం నిర్వహిస్తాం..



నగరంలో అండర్ అసెస్‌మెంట్ చేయడంపై ఏజెన్సీ నిర్వాహకులతో సోమవారం సమావేశం నిర్వహిస్తాం. నగరం అంతటా సర్వే చేయడం, అసెస్‌మెంట్ల కొలతలు, అదనపు నిర్మాణాల గుర్తింపు, జియో ట్యాగింగ్ వంటి వాటిపై ఏజెన్సీ బాధ్యులతో చర్చిస్తాం. అండర్ అసెస్‌మెంట్ పక్కాగా జరిగేలా ఏజెన్సీకి ఆదేశాలు ఇచ్చి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– అభిషేక్ అగస్త్య, కమిషనర్, కేఎంసీ

నగరమంతటా సర్వే..

నగరంలోని 20 రెవెన్యూ వార్డుల పరిధిలో 60 డివిజన్లలో థర్డ్ పార్టీ అయిన ప్రైవేట్ ఏజెన్సీతో అండర్ అసెస్‌మెంట్ చేయించాలని అధికారులు నిర్ణయించారు. ఒక్క డివిజన్‌లో సర్వే చేస్తేనే రూ.62 లక్షల వరకు ఆస్తి పన్ను పెరగడంతో నగరం అంతటా సర్వే చేయించాలని అధికారులు అంచనా వేస్తున్నారు. నగరంలో ఇటీవల కాలంలో కమర్షియల్ భవనాల సంఖ్య పెరగడం, అదనపు నిర్మాణాలు జరగడంతో ఇవి కేఎంసీ అసెస్‌మెంట్‌ల లెక్కల్లో ఉన్నాయా..? లేదా..? అనేది తెలియని పరిస్థితి. అందుకే నగరం అంతటా సర్వే చేస్తే వాస్తవ నిర్మాణాలేంటో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఫలితంగా రూ.5 కోట్ల నుంచి రూ.6 కోట్ల వరకు ఆదాయం పన్ను పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.